మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్/వనపర్తి/జోగులాంబ గద్వాల/నారాయణపేట

## తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించడమే బిజేపి లక్ష్యం..!

- రాష్ట్రంలో చదువుకుంటే ఉద్యోగాలు రావు..డబ్బులుంటేనే ఉద్యోగాలు..
- ప్రభుత్వ శాఖలపై పట్టుకోల్పోయిన సీఎం కేసీఆర్..
- కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తుండు..
- లిక్కర్ వ్యాపారంతో దేశవ్యాప్తంగా తెలంగాణ పరువు బజారుకు ఈడ్చారు..
- తెలంగాణలో దోచుకున్నది సరిపోక ఢిల్లీకి పయనమయ్యారు..
- వనపర్తి లో మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్..



**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్య మంత్రి చేసి రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దోపిడీ చేస్తున్నాడని తెలంగాణలో కేసీఆర్ ను బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే బీజేపీ ప్రధాన లక్ష్యం అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజూరబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చదువుకుంటే ఉద్యోగాలు రావని, డబ్బులుంటేనే ఉద్యోగాలు వస్తాయని పేపర్ లీకులు చేస్తూ వందల కోట్ల రూపాయలను దోచే పనిలో పెద్దలు సిద్ధపడ్డారని 13 సంవత్సరాల తరువాత గ్రూప్-1 పోస్టులు వేసినప్పటికీ టీచర్ పోస్టులు ఎక్కడ ఖాళీగా ఉన్నాయో చెప్పాలి అంటూ ముఖ్యమంత్రి పేర్కొనడం సిగ్గుచేటు అని 1985 నుండి ఓటమిపాలు కానీ కేసీఆర్ ప్రజల పట్ల ఎంత అవగాహన ఉందో అర్థమవుతుందని ఆయన ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు చేసి సంవత్సరాల పొడుగున ఎదురుచూసిన బిల్లులు రావడం లేదని ఎంతో మంది కాంట్రాక్టర్లు సూసైడ్ చేసుకున్న సంఘటనలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. బిల్లులు వస్తాయన్న ఆశతో బీఆర్ఎస్ లో ఉన్నారు తప్ప బీఆర్ఎస్ పై కాంట్రాక్టర్ లకు ఏ మాత్రం ప్రేమ లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రభుత్వంలోని ఏ శాఖపై పట్టులేదని ఉంటే ఫాంహౌస్ లేదంటే ప్రగతి భవన్ లో తప్ప మరెక్కడ కనిపించరని అన్నారు. రాష్ట్రంలో 4పరీక్షలు జరిగితే అన్నీ పేపర్ లీకులు అయ్యాయని మిగతా రెండు కూడా లీక్ అవుతాయేమోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం వస్తేనే తెలంగాణలో పక్కగా సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆయన గుర్తు చేశారు. బీజేపీ పోటీ కోసం పనిచేయడం లేదని కేవలం కేసీఆర్ ను ఓడించడమే ప్రదాన లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఎవరు తప్పుచేసిన చివరకు తన కొడుకు, కూతురు అయిన క్షమించబోనని చెప్పిన ముఖ్యమంత్రి కుటుంబ పాలనలో తెలంగాణలో దోచుకున్నది సరిపోక లిక్కర్ దందా చేసేందుకు ఢిల్లీకి పయనమయ్యారని ఆయన మండిపడ్డారు. ఒక మహిళ అయిఉండి లిక్కర్ వ్యాపారం చేయడం మహిళా లోకానికే మాయని మచ్చ తెచ్చారని తాను తప్పు చేశానని 24గంటల్లో నన్ను ఖతం పట్టించారని మరి నీ కూతురు విషయంలో ఎందుకు రాజీపడ్డారని సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పెట్టిన పోస్టుల మీద కూడా కేసులు నమోదు చేస్తూ రాష్ట్రంలో భయభ్రాంతులకు గురి చేయడం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, అశ్వదామ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, డోకూరు పవన్ కుమార్, మున్నూరు రవీదంర్, డి.నారాయణ, బి.శ్రీశైలం, మాధవ రెడ్డి, రామన్ గౌడ్, పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, అనుజ్ఞ రెడ్డి, సూగూరు రాములు, ప్రవీణ్, నందిమల్ల రవి, ప్రభు యాదవ్, రాజశేఖర్ గౌడ్, ఎద్దుల రాజు, ఓం ప్రకాష్ చారి తదితరులు ఉన్నారు.

## వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలి..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** వేసవిలో దాహం తీర్చే చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేస్తే ప్రజల దాహార్తి తీర్చినవారవుతారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం ఐడీఓసీ లో జిల్లా కలెక్టర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్

## లిథియం గిగా సెల్ పరిశ్రమ వేరే లెవల్..!

- అనవసర రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షాలు
- ముక్తకంఠంతో స్వాగతిస్తున్న మూడు గ్రామాల ప్రజలు
- చిత్తూరు వెళ్లి బ్యాటరీ పరిశ్రమ సందర్శన
- కంపెనీ ఏర్పడితే ఊహకందని స్థాయిలో మార్పులు
- తమకు అమర్ రాజా కంపెనీ కావాలంటున్న స్థానికులు

దివిటిపల్లి ఐటీ కం ఎనర్జీ పార్క్ వద్ద అతి త్వరలో ఏర్పాటు కానున్న లిథియం గిగా సెల్ కంపెనీతో ఈ ప్రాంతం రూపురేఖలు మారనున్నాయి. కంపెనీ ఏర్పాటయితే ఈ చుట్టు పక్కల పది గ్రామాల వరకు అభివృద్ధికి అడుగులు పడనున్నాయి. దాదాపు ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా ఉద్యోగ అవకాశం కూడా లభించే అవకాశం ఉండడంతో కుటుంబాలు అన్ని బాగుపడ్తాయి. అత్యున్నత సాంకేతికతతో కూడిన పాల్యూషన్‌ను నియంత్రించే సెల్ పరిశ్రమ దేశంలోనే మొదటి యూనిట్ మహబూబ్‌నగర్ కేంద్రంగా ఏర్పాటు కానుండడంతో ఈ ప్రాంతం చరిత్రలో నిలిచిపోనున్నట్లు మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

- మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 27,ప్రభాతవార్త



దివిటిపల్లి ఐటీ టవర్ వద్ద మూడు గ్రామాల ప్రజలు





ఐటి టవర్ వద్ద విద్యార్థులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అమర్ రాజా లిథియం గిగా సెల్ పరిశ్రమ..ఈ పేరు వినగానే ఇది బ్యాటరీ పరిశ్రమ, చాలా పొల్యూషన్ వస్తుంది...ఈ ప్రాంతంలో కనీసం గడ్డి కూడా మొలవదు..నీళ్ల గాలి కూడా కాలుష్యంతో నిండుతాయంటూ ప్రతిపక్షాలు చేసిన దుష్ప్రచారాన్ని కండిస్తూ ఈ పరిశ్రమ తమకు కావాలంటూ స్థానికులు ఇటీవలే కుండ బద్దలు కొట్టేలా తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి సమీపంలోని అమర్ రాజా పరిశ్రమను స్వయంగా వెళ్లి చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. కాలుష్యం అనే మాటే లేదని తెలుసుకున్నారు. అనవసరంగా ఇన్నాళ్లు ఆయోమయంలో పడి బంగారం లాంటి పరిశ్రమపై అపనమ్మకంతో ఉన్నామని, మన బిడ్డల భవిష్యత్తుకు బాటలు వేసే పరిశ్రమ కావాలంటూ కృత నిశ్చయానికి వచ్చారు.

**పరిశ్రమ ఏర్పాటుతో..**

లిథియం పరిశ్రమ ఏర్పాటుతో మహబూబ్‌నగర్ దిశ దశ మారనున్నది. ప్రత్యక్షంగా 10వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయి.పరిసర గ్రామాలైన ఎదిర, దివిటిపల్లి, అంబటిపల్లి రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. రూ.10వేల కోట్ల విలువ చేసే కంపెనీ ఏర్పాటుతో చుట్టు పక్కల భూములకు ధర పెరుగుతుంది. విద్యా, వైద్యం,ఉపాధి, ఉద్యోగ కల్పనకు కంపెనీ వారు ప్రత్యక శ్రద్ద తీసుకుంటారు. ఉద్యోగం వచ్చిని వారికి కంపెనీ వారే విద్యా, వైద్యం అందిస్తారు. చుట్ట పక్కల గ్రామాల వారికి దాదాపు ప్రతి ఇంటికీ ఉద్యోగ అవకాశాలు లభించే పరిస్థితి ఏర్పడనునండడంతో కుటుంబ ఆర్థిక మెరుగవుతుంది. జీపీలకు ట్యాకులు కూడా అత్యధికంగా వసూలు కానుండడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయి. దీంతోపాటు అనేక చిన్న పరిశ్రమలు రానుండడంతో ఈ ప్రాంత రూపు రేఖలు మారనున్నాయి.

**కాలుష్యం కంట్రోల్ చేసే పరిశ్రమ..**

ప్రపంచ వ్యాప్తంగా వెలువడుతున్న వివిధ వాహనాల కాలుష్యాన్ని అరికట్టేందుకు దేశంలోనే మొదటి లిథియం గిగాసెల్ పరిశ్రమ దివిటిపల్లి లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పలు సందర్భాల్లో వెల్లడించారు.

**తిరుపతి పరిశ్రమ సందర్శనతో..**

అప్పటివరకు చుట్ట పక్కల గ్రామాల ప్రజలకు ఉన్న అనుమానాలన్నీ పటాపంచెలయ్యాయి. పర్యాటక శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో రెండు బస్సుల్లో 80 మంది అంబటిపల్లి, ఎదిర, దివిటిపల్లి గ్రామాల ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వద్ద ఉన్న అమర్ రాజా బ్యాటరీ పరిశ్రమను సందర్శించారు. చుట్టపక్కల గ్రామాల వేలాది మందికి ఉద్యోగాలు, కంపెనీ వద్దే ప్రత్యేక ఇండ్లు, పిల్లలకు వద్య, వైద్యం సౌకర్యాలతో అత్యంత అద్భుతంగా పరిశ్రమలోనే అన్ని ఒకే చోట ఉండడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.

**మహబూబ్‌నగర్ రూపురేఖలు మారుతాయి.**

అమర్ రాజా లిథియం గిగా సెల్ కంపెనీ ఏర్పాటైతే ఒక్కసారిగా ఊహించని రీతిలో మార్పులు వస్తాయి. ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. నాలుగైదేండ్లల్లో మహబూబ్‌నగర్ రెండింతలు అయితది. పట్టణానికి పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్,అన్ని మల్టీబ్రాండ్ షోరూంలు వస్తాయి. వచ్చే నెలలో దివిటిపల్లి ఐటీ టవర్‌లోకి 5 సాఫ్ట్‌వేర్ కంపెనీలు రానున్నాయి. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు తీసుకొస్తాను. కానీ కొందరు దుర్మార్గులు ఓర్వలేక కాలుష్యం అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. స్థానిక ప్రజల అపోహలు తొలగాలనే చిత్తూరులోని అమర్ రాజా కంపెనీ సందర్శనకు మూడు గ్రామాల ప్రజలను పంపించాం. అక్కడ చూసి కాలుష్యం లేదని స్పష్ట చేశారు. ఎవరెన్నీ అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు.

– వీ శ్రీనివాస్‌గౌడ్, ఎక్సైజ్, పర్యాటక, క్రీడా శాఖ మంత్రి

**కంపెనీ చుట్టు పచ్చని గడ్డి..**



అమర్ రాజా బ్యాటరీ కంపెనీ ఏర్పడితే నీరు, గాలి, వాతావరణం కాలుష్యం అయితుందని చెబితే భయపడ్డాను. కానీ చిత్తూరు వెళ్లి పరిశ్రమను చూశాకా అది తప్పని తేలింది. రెండు రోజులు అక్కడే ఉండి అన్ని పరిశీలించాం. కంపెనీ ఆవరణలోనే పచ్చని గడ్డి ఉన్నది. పశువులు కూడా ఉన్నాయి. నిత్యం ఆ పాలతోనే అక్కడి సిబ్బందికి కాఫీ, టీ ఇస్తున్నారు. చుట్టు పక్కల గ్రామాల వారికి ఉద్యోగాలు కూడా వస్తాయి.

– హనుమంతు,ఎదిర,మాజీ ఉప సర్పంచ్

## ఆదాయ వనరులు పెంచుకునే మార్గాలను అన్వేషించాలి...

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**కల్వకుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** మున్సిపాలిటిలో ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని, ఆదాయం ఉంటునే అభివృద్ధి సాధ్యమవుతోందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఉదయం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కల్వకుర్తి మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.ఆశ్రిత్‌కుమార్ కల్వకుర్తి మున్సిపాలిటికి సంబంధించి 2021-22, 2022-23 సంవత్సరానికి వచ్చిన ఆదాయం వ్యయంతో పాటు 2023-24సంత్సరానికి బడ్జెట్ అంచనా ఆదాయం,వ్యయంపై రూపొందించిన నివేధికను సభ్యులకు చదివి వినిపించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 44కోట్ల 33లక్షల 50వేల బడ్జెట్‌తో ఆమోదం చేసుకున్నారు. ఇందులో ఏప్రిల్ ఒకటి 2023 నాటికి ప్రారంభ నిల్వ 395.93 లక్షలు కలుపుకొని 2023-24లో సాధారణ ఆదాయం 1283.50 లక్షలుగా లెక్క చూపించారు. అంచనా క్యాపిటల్ ఆదాయ వ్యయములు, డిపాజిట్లు అప్పులు 3150 లక్షలు ఉంటాయన్నారు. 2023-24 సంవత్సరానికి అంచనా వ్యయం 1238.35 లక్షలు అవుతుందన్నారు. 2024 మార్చి 31 నాటికి 441.08 లక్షలు మిగులు బడ్జెట్ ఉంటుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయ వనరులు పెంచుకోవాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏ మున్సిపాలిటి అయిన రుణాలు తీసుకోవడం సహజమని, అయితే తీసుకున్న రుణాలపై ఆదాయం సమకూర్చుకోవడంపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటిలో కొత్తగా కలిసిన గ్రామ పంచాయతీలు, కొత్తగా ఏర్పడిన కాలనీలపై ఎక్కువ శ్రద్ద పెట్టి మౌళిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ పారిశుధ్యం, షాపింగ్ కాంప్లెక్స్, సమీకృత మార్కెట్ ఏర్పాటుకు సహకరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. స్మశాన వాటిక ఏర్పాటుకు కనీసం 3 ఎకరాల స్థలం అవసరం ఉందని తెలియజేశారు. మున్సిపాలిటి అభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తామని తెలియజేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహేద్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## ధరణి సమస్యలపై దృష్టి సారించాలి..

### మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త :** పెన్షన్లు, ధరణిలో భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో భాగంగా పాత కేసుల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు. భూములకు సంబంధించి ధరణి దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, అందువలన తహసిల్దార్‌లు ముందుగా 2022 వరకు పెండింగ్‌లో ఉన్న కేసులపై దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. సుమారు 430 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందువలన వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. అలాగే పెన్షన్లకు సంబంధించి 2022 వరకు పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై దృష్టి సారించాలని డిఆర్‌డిఓ యాదయ్యను ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారి మండలాలలో కంటి వెలుగు వైద్య శిబిరాలను తనిఖీ చేసి శివిరాల నిర్వహణపై తనకు నివేదిక ఇవ్వాలని కోరారు. కాగా సోమవారం నాటి ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, సర్వే,ధరణిలో మ్యూటేషన్లు ధృవపత్రాల జారీ, వ్యక్తిగత సమస్యలు, పెన్షన్ల మంజూరి,ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు. ఆయా ఫిర్యాదుల సమర్పణ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాలకు సంబంధించిన ఫిర్యాదులపై సంబంధిత మండల తహసిల్దార్‌లు, ఎంపిడిఓలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి సంబంధిత జిల్లా అధికారిని తన వద్దకు పిలిపించుకుని ఆ సమస్య పరిష్కారానికి తగు చర్యల నిమిత్తం సూచనలు, సలహాలు జారీ చేశారు. స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, డిఆర్‌డిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి,జిల్లా అధికారులు ఉన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ జి.రవినాయక్

## ప్రజా ప్రతినిధుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సుస్థిర గ్రామ అభివృద్ధి లక్ష్యాలపై మూడు అంచల ప్రజాప్రతినిధులకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరయ్యారు. మనరాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్వహించిన ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలలో పల్లె ప్రగతి ఒకటి అన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి రెండు ఒకటే అంటారు. కాబట్టి మన కన్నతల్లిని ఎలాగా చేసుకుంటామో మన గ్రామాలను కూడా చిన్న,పెద్ద కులం మతం అంటూ తేడా లేకుండా మనమందరం కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగిపోదామని అన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయ మొదటి ప్రకారం ప్రారంభోత్సవం..

### హాజరైన మంత్రి నిరంజన్ రెడ్డి, స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి..



ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వీరశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి ప్రాకార ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ తన తల్లిదండ్రులు మున్నూరు లక్ష్మీ దేవి, టైపు కృష్ణయ్యల జ్ఞాపకార్థం అయ్యప్ప ఆలయం వేళ్లే దారిలో భగీరథ చౌరస్తా వద్ద దాదాపు రూ.10లక్షలతో నిర్మించిన మొదటి ప్రాకారాన్ని బ్రహ్మ విద్య కుటీర్ ఉత్తరకాశీ పీఠాధిపతి స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఉదయం 7గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయం నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా స్వామి శరణలతో, భజనలతో,పాటలు పాడుకుంటూ మొదటి ప్రాకారం వరకు తీసుకువచ్చారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నవగ్రహ పూజలు నిర్వహించి, యాగం త్యాగాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వాసంతి దంపతులు నవగ్రహ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మ విద్య కుటీర్ ఉత్తరకాశీ పీఠాధిపతులు స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి నూతనంగా నిర్మించిన ఆలయ మొదటి ప్రాకారాన్ని పూజలు నిర్వహించి ప్రారంభించారు. కాగా ఓ కార్యక్రమం నిమిత్తం వనపర్తికి వచ్చిన బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆలయ ప్రాకారం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వనపర్తి పట్టణ పరిసర గ్రామ ప్రజలు, అయ్యప్ప స్వామి భక్తులు అందరికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బి.కృష్ణ, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, నారాయణ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ సిద్దాంతి, కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, అమరవాది, నరేందర్, గట్టు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి..

### ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి

**పాన్‌గల్,మార్చి 27 ప్రభాతవార్త:** అందరి సహకారం ఉంటేనే గ్రామాలు అభివృద్ది చెందుతాయని అలాగే షాగాపూర్ గ్రామం మరింత అభివృద్ది చెందాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని షాగాపూర్ గ్రామంలో రూ.16లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఇటీవల గ్రామానికి రూ.50లక్షలు చేయడం జరిగిందని సీసీ రోడ్లు, డ్రైనేజీల ఫార్మేషన్ రోడ్లు తదితర నిర్మాణ పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాద్యత ప్రతి ఒక్కరి పై ఆధారపడి ఉందని అన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ మౌనిక తిరుపతి యాదవ్, ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్ లు మాట్లాడుతూ గ్రామంలో మరిన్ని సమస్యలు ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే ను కోరారు. గ్రామాల అభివృద్ధి ముందుంటానని తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని త్వరలోనే కావలసిన నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఉత్తమ గ్రామ పంచాయితీగా అవార్డు అందుకున్నందుకు గ్రామ సర్పంచ్ ని అందకు సహకరించిన గ్రామ ప్రజలను అభినందించారు. గ్రామంలో నిర్మించాలనుకుంటున్న శివాలయం పునర్మిర్మాణం కోసం సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని అన్నారు. గతంలో లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో పల్లెల్లో పాలన సాగుతొందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కిషన్ నాయక్, వైస్ చైర్మెన్ సోమనాథ్ నాయక్, మండల రైతు సమితి కో ఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, ఉపసర్పంచ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు శేఖర్ నాయక్, హనుమంతు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, తిరుపతయ్య యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

## కమలం గూటికి పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి..

- ఆయన వెంటే వనపర్తి జడ్పీ చైర్మెన్,
- వనపర్తి ఎంపీపీ, పెద్దమందడి సర్పంచులు, ఎంపీటీసీ లు..
- మేఘారెడ్డిని కలిసి బీజేపీలోకి ఆహ్వానించిన ఈటల రాజేందర్..

**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి తో పాటు వనపర్తి జడ్పీ చైర్మెన్ లోక్‌ణాథ్ రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి కమలం గూటికి చేరనున్నారు. సోమవారం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వనపర్తిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి మాజరైన అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని తిరుమల హిల్స్ లో గల మేఘారెడ్డి ఇంటికి ఈటల రాజేందర్ వెళ్లి బీజేపీ లోకి ఆహ్వానించారు. అక్కడే ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. మేఘారెడ్డితో పాటు పెద్దమందడి మండలంలోని 9 గ్రామాల సర్పంచులు పలువురు ఎంపీటీసీ లు, కొంతమంది సింగిల్‌విండో డైరెక్టర్లు పెద్దమందడి మాజీ సింగిల్‌విండో చైర్మెన్ ఐ.సత్యారెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేఘారెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నట్లు తెలిసింది. బీజేపీ వేదికగా బీఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాడి తెలంగాణను కాపాడుకుందామని ఈటల వారితో సంభాషించినట్లు తెలిసింది. ఈ చేరికలపై మేఘారెడ్డి వర్గం సముఖంగానే ఉన్నట్లుఆయన వర్గంలోని కొందరు సర్పంచులు, ఎంపీటీసీలు తెలిపారు. ఈ చేరికలు ఒక తేదీనీ ఖరారు చేసి పెద్దఎత్తున బీజేపీలో కమలం తీర్థం పుచ్చుకునే విధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. బీజేపీ లో చేరిక అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించనున్నట్లు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సర్పంచులు తెలిపారు.



ఈటలకు స్వాగతం పలుకుతున్న పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు సత్యారెడ్డి

## నేనున్నా..అధైర్య పడకండి..

### - కార్యకర్తలకు మంత్రి శ్రీనన్న భరోసా

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 27, ప్రభాతవార్త:** భర్త చనిపోయిన నిర్మల అనే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆమె పిల్లలు, క్యాన్సర్ బాధి తుడు శ్రీనివాసులు ఆయన భార్య పున్నమ్మ కుటుంబాలకు అండగా ఉంటానని మంత్రి భరోసానిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్‌లో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వారు తమ ఆవేదనను మంత్రికి చెప్పుకొన్నారు. పూణె వలస వెళ్లిన హన్వాడ మండలం గొల్లబండ తండాకు చెందిన గోపాల్ అక్కడే అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త మృతితో ఇద్దరు పిల్లల పోషణ, చదువు భారంగా మారడంతో తన పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసానిచ్చారు. అదేవిధంగా బోయపల్లికి చెందిన శ్రీనివాసులుకు క్యాన్సర్ బారిన పడడంతో కుటుంబ పోషణ, వైద్య ఖర్చులు తలకుమించిన భారంగా మారాయి. భార్య పున్నమ్మ కూలి పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నది. ఈమేరకు కార్యకర్తల ఆవేదన విన్న మంత్రి చలించిపోయారు. పిల్లలను వెంటనే గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. ఆమెకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఏ కార్యకర్తకు ఎలాంటి ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, ఏ అర్ధరాత్రి అయినా తాను అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం కార్యకర్తల కుటుంబాలకు తానే స్వయంగా భోజనం వడ్డించారు.



కార్యకర్తలు నిర్మల, శ్రీనివాసులు కుటుంబాలతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## శాంతియుతంగా నిరసనలు తెలుపడం హక్కు

**- బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికువమార్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసనలు తెలుపడం ప్రతి ఒక్కరి హక్కు అని, ఆ హక్కును ప్రభుత్వం హరిస్తుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ సమీపంలో పాతపాలమూరు పాత బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు ఎన్‌పీ వెంకటేశం మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మించేవరకు పోరాటం చేస్తామన్నారు. అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని, తాము భయపడమని స్పష్టం చేశారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకున్నదని, ఎన్నో ప్రమాదాలకు నలయంగా మారిందని పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి అన్నారు. బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కలెక్టర్ రవినాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి, శేరి పాండురంగారెడ్డి, పట్టణాధ్యక్షుడు నారాయణయాదవ్, విజయ్, సంపత్ పాల్గొన్నారు.



## కరాటే పోటీలలో పేట విద్యార్థుల ప్రతిభ..

**మక్తల్, మార్చి 27 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మక్తల్ ప్రాంతానికి గ్రాండ్ చాంపియన్ మార్చి 26న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మక్తల్ డ్రాగన్ చోటు ఖాన్ కరాటే దు ఇండియా వారి విద్యార్థులు చక్కటి క్రీడా స్ఫూర్తితో మంచి మెలకువలతో కరాటే కటాస్ విభాగంలో నైపుణ్యం ప్రదర్శించి చాంఫియన్‌షిప్ గెలుచుకున్నారు. అదేవిధంగా కుమ్ముటి (స్పైరింగ్) విభాగములో గ్రాండ్ చాంపియన్ పోటీలలో రన్నర్‌గా నిలిచిన మనీష్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్ కరాటే పోటీలలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. ఈ కరాటే వలన సమాజంలో పేరు ప్రఖ్యాతులు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కరాటే ఫౌండర్ సలాంబిన్ ఉమర్, ఎగ్జామినల్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంఛార్జి సలీం విద్యార్థులు పాల్గొన్నారు.



## పెర్కివీడులో ఘనంగా ధ్వజమెత్తిన ప్రతిష్టాపన..

**కోయిల్‌కొండ, మార్చి 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెర్క్వివీడ్ గ్రామంలో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయం ముందు ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా గావించారు. వేద పండితులైన బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చరణాల మధ్య, భక్తజన సందోహం మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించి ద్వజాస్థంభ ప్రతిష్టాపనను నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండుగలా కొనసాగింది. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం గ్రామ సర్పంచ్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీధర్ కిశోర్, ఉపసర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ ధన్‌పాల్‌రెడ్డి, గ్రామస్తులు లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కె.మల్లారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, సదాశివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిఐని కలిపిన జర్నలిస్టులు..

**మక్తల్, మార్చి27 ప్రభాతవార్త :** మక్తల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అనంతప్రసాద్, గౌరవ అధ్యక్షులు సురెందర్‌ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌కు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో సిఐ సీతయ్యను కలిశారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా విడియోలు, ఫొటోలు తీయడం సహజమని, వారి వద్ద నుంచి ఫోన్లు లాక్కొని బలవంతంగా విడియోలు డిలీట్ చేయడం అనైతికమని, అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐని జర్నలిస్టులు కోరారు. దీనిపై స్పందించిన సిఐ జర్నలిస్టులు కోరారు. దీనిపై స్పందించిన సిఐ జర్నలిస్టుల వద్ద నుంచి ఫోన్లు లాక్కోవడం తగదని అలాంటి వారిపై చర్యలు తీసు కుంటామని భరోసా ఇచ్చారు. సిఐను కలిసిన వారిలో ప్రెస్‌క్లబ్ జనరల్ సెక్రెటరీలు శివశంకర్, నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు రవికుమార్, నరెందర్, పృథ్విరాజ్, సీనియర్ రిపోర్టర్లు అంజన్‌ప్రసాద్, ఎల్లారెడ్డి, రాము, నీంకర్ శ్రీనివాస్‌రావు, రవికుమార్‌గౌడ్, వాకిటిఅశోక్, వల్లంపల్లి శ్రీను, రవిందర్‌రెడ్డి, వల్లంపల్లి రమేష్, చిన్నా, హషీమ్, అమ్మపల్లి శ్రీను, కార్తీక్ పాల్గొన్నారు.



## మతిస్థిమితం లేని మహిళను గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్సై రామన్ గౌడ్..

**వీపనగండ్ల, మార్చి 27 ప్రభాతవార్త:** వీ పనగండ్ల మండల కేంద్రంలో గత మూడు రోజులుగా మతిస్థిమితం సరిగా లేని ఒక హారతి అనే మహిళా గ్రామంలో తిరు గుతుం డగా స్థానికులు ఎస్ఐ రామన్ గౌడ్‌కు తెలపగా స్థానిక ఎస్సై తమ సిబ్బంది తో ఆ మహిళను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి చికిత్స చేయించి గత రెండు రోజుల నుండి ఆమె ఏం తినలేదని ఆమెకు కావలసిన భోజన సదుపాయం కల్పించి ఆమె చెప్పిన వివ రాల ప్రకారం కర్నూలు జిల్లా పరిధిలోని కల్లూరు గ్రామంలో ఆమె కూతురు భవాని కి అప్పజె ప్పినట్లు ఆయన తెలిపారు. ఆమె నుంచి వివరాలను సేకరించిన ఎస్సై ఆమెది కర్నూలు జిల్లా కేంద్రంలోని కల్లూరు గ్రామని, ఆమె పేరు హారతి, భర్త భాస్కర్, ఆమెకు ఒక కూతురు, కుమారు డు ఉన్నట్లు తెలిపిందని ఆమె చెప్పిన వివరాల ప్రకారం ఎస్సై తన ఖర్చుతో ఆ మహిళలను తన కూతురు భవానికి అప్పగించినట్లు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ స్థానిక ఎస్సై రామన్‌గౌడ్ కు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.




## అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు..

**అధ్యక్షులుగా కర్రెం పృథ్విరాజ్, ప్రధాన కార్యదర్శిగా బండారి కృష్ణ**

**మక్తల్, మార్చి 27 ప్రభాతవార్త :** అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా ఎంఆర్ సూర్యనారాయణ, తులశప్ప, గోలపల్లి పోస్టు నారాయణ, కర్రెం హనుమంతు, దత్తాత్రేయ, డొంగుల పోలప్పల ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ 717/1978 సంఘం ఎన్నికలు ఆదివారంఉదయం 7 గం.ల నుండి ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. తదనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కాగా రాత్రి 11 గం.లకు లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కర్రెం పృథ్విరాజ్, ఉపాధ్యక్షులుగా బ్యాగరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, సహాయ కార్యదర్శి కర్రెం రవికుమార్, కోశాధికారిగా డి.త్రిమూర్తి, ఉపకోశాధికారిగా ఎ.తరుణ్, సాంస్కృతిక కార్యదర్శిగా పరంజ్యోతి కార్యవర్గ సభ్యులుగా కర్రెం అంజప్ప, కర్రెం శ్రీనివాసులు ఎన్నికయ్యారు. అనంతరం కేశవనగర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నూతనంగా ఎన్నికైన కమిటి అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తామని, పీడిత ప్రజలకు అండగా ఉంటామని ప్రమాణం చేశారు.



# ఘనంగా ధ్వజస్తంభం, బొడ్రాయి, ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమం

## నూతన దేవాలయ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**ధరూర్, మార్చి27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పేర్ గ్రామంలో నూతన దేవాలయం శ్రీశివ ఆంజనేయస్వామి ద్వజస్తంభం, బొడ్రాయి, ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దంపతులు బండ్లజ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీశ్రీశ్రీ శివాంజనేయస్వామి దేవాలయం విగ్రహ, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. దేవాలయ కంపౌండ్ వాల్ నిర్మాణానికి వారం రోజుల్లో విధులు కేటాయిస్తున్న ఎమ్మెల్యే ఉప్పేర్ గ్రామంలో పురాతనమైన వెంకటేశ్వరస్వామి దేవాలయం పున: నిర్మాణానికి వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఇప్పిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పేర్ గ్రామప్రజల త్యాగ ఫలితంతోనే నేడు గద్వాల నియోజకవరం రైతులకు రెండుపంటలకు నీరు లభిస్తుంది. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో దేవాలయంలో లేక ప్రజలు ఇబ్బందిపడడం జరిగింది. కెసిఆర్ సహకారంతో గ్రామంలో దేవాలయంలో అన్ని విధాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. చుట్టు పక్కల గ్రామాలలో కూడా దేవాలయాలు త్వరగా ప్రారంభించబడిన ఎండోమెంట్ ద్వారా అన్ని విధాలుగా వ్యవహారాలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడాలని హిందువునని గర్వించు హిందువుగా జీవించు ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి. గ్రామంలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలోభక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరు కలిసి మెలిసి ఉండాలని దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపాడుతున్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం, ఉప్పేర్ గ్రామ, అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పడం జరిగింది.

గ్రామంలోని రైతులకు అభివృద్ధి చెందాలని పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలందరికి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటి ఛైర్మన్, వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ మాసమ్మ, ఎంపిటిసి రేణుక, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, సర్వారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హనమంత్‌రెడ్డి, భీంరెడ్డి, నరేష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

## కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ వనపర్తిలో కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష..

**వనపర్తి టౌన్, మార్చి 27 ప్రభాతవార్త:** రాజకీయ కక్షలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసింది ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం ప్రజాస్వామిక పరిరక్షణ దీక్ష చేపటుతూ సత్యగ్రహ చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ఆఘమేఘాల మీద అన్హత వేటు ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని అన్నారు. జోడో యాత్రలో బీజేపీ వైఫల్యాలను రాహుల్ గాంధీ ఎండగట్టి, పార్లమెంట్‌లో ఆదానీ కుంభకోణంపై పట్టు ప్రశ్నిస్తునందుకే బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు ఇలాంటి వాటికి కాంగ్రెస్ భయపడదని కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది కావున ప్రజల్లో రాహుల్ గాంధీ పట్ల విశ్వాసం పెరగడంతో ఆయన్ని చూసి భయపడుతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అప్రజాసామీకంగా ఎమర్జెన్సీ తలపిస్తూ నియంత పోకడలకు పోయి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలను లేకుండా చేసి అణిచి వేయడమే లక్ష్యంగా బీజేపీ పాలన సాగుతూ రాహుల్ గాంధీ పై అనర్హత వేటు బీజేపీ నియంతృత్వానికి అణిచివేతకు నిదర్శనమని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని మోదీ ప్రభుత్వం ప్రజాసామీక పార్లమెంట్ వ్యవస్థలో నేడు చీకటి రోజు మోదీ నియంత పోకడలకు ఇది పరాకాష్ట అని రాహుల్ గాంధీ పై వేటు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు కావున బీజేపీ చర్యలను ప్రజాస్వామిక వాదులు, ప్రజలు తీవ్రంగా ఖండించి బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు గౌడ్, అయూబ్‌ఖాన్, కోట్ల రవి, చీర్ల చందర్, నందిమల్ల యాదయ్య, ఎండి.బాబా, సాధీఖ్, మహిళా నాయకురాలు రాధమ్మ, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెంటన్న, నారాయణ, విజయ్ కుమార్, పరమేష్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శేఖర్ యాదవ్, పర్వతాలు, బోయేజ్, గొల్ల బాబు, దివాకర్, రోహిత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

### ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభను

## విజయవంతం చేయండి:టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్

**పెబ్బేరు, మార్చి 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్, రామన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ సభను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సభను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రావుల చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వస్తున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత ప్రజలకు రాజకీయ చైతన్యం వచ్చిందని ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేసిన తరువాతే సంక్షేమ పథకాలు ప్రజలకు చేయువయ్యాయని అన్నారు. అలాగే ప్రతి సామాన్యుడికి కావాల్సిన అనేక సంక్షేమ పథకాలను రూపొందించి తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు విద్య. ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ లతో పాటు వారి అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజశేఖర్, సితా, వెంకటేష్, గోల్డ్ బాలస్వామి, ఆనంద్, బాలపీరు, దామోదర్, ఆంజనేయులు, పాల్గొన్నారు.



## సిగ్నల్స్ జంప్ చేయకండి... జరిమానాలకు గురి కాకండి

### వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్

**గద్వాల ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర స్టాప్‌లైన్ దాటితే రూ 1000 సమర్పించుకోవాల్సిందేనని గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ వాహనదారులకు తెలియజేశారు. అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల ట్రాఫిక్ ఎస్సై తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ ఎస్సై తన సిబ్బంది ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌పై, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర రెడ్‌లైట్ దాటితే ఇకపై కఠిన చర్యలు, భారీ జరిమానా తప్పవని ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ వాహనదారులను హెచ్చరించారు. ఇక రెడ్‌సిగ్నల్ దగ్గర అడ్డ దిడ్డంగా వాహనాలు నిలిపే వారిపై కూడా దృష్టి పెడతామన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని, మితిమీరిన వేగంతో వెళ్లవద్దని, ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించరాదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి పట్ల చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరు వాహనం ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. అనుమతి లేనిచోట వాహనాలను పార్కింగ్ చేయరాదని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది బలరాం, శివకుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.



ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రాహుల్‌గాంధి మీద కక్షపూరితంగా అనర్హత వేటువేయడం..

### ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసినట్టే.. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్

**గద్వాల ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త :** రాహుల్‌గాంధి మీద కక్షపూరితంగా అనర్హత వేటు వేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని, మానవత్వాన్ని చంపడానికి నిదర్శనమని అందుకోసం ఏఐసిసి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశానుసారంగా గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధి విగ్రహానికి మెమోరాండం ఇచ్చి ధర్నా, నిరసన చేపట్టారు. ఇసాక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి కక్షపూరితంగా పాత కేసులో చిన్నమాట చెప్పినందుకు రెండేళ్ల జైలుశిక్ష విధించడం అనేది ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. దీనికి హద్దులుగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం అయిన బిజెపి ఆదానిని కాపాడాలనే ఉద్దేశంతో రాహుల్‌గాంధి ఆదానిమీద ఎక్కువ మాట్లాడతాడనే ఉద్దేశంతో అతని ఎంపి పదవికి అనర్హత వేటు వేయడం చాలా ఆలోచించే విషయంని ఇది ప్రజాస్వామ్యం బతుకుతుందా ఈ బిజెపి పరిపాలనలో, మానవత్వం కొంచెమైనా కనబడుతుందా ఈ బిజెపి పరిపాలనలో కొంచెం ఆలోచించండి ప్రజలారా సరైన సమయంలో బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కిగాయత్, గద్వాల టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జాంగిర్, గద్వాల టౌన్ కాంగ్రెస్ నాయకులు రాము, గద్వాల టౌన్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు కౌసర్‌బేగ్, మైనొద్దిన్, గోపాల్, మెహబూబ్, ముస్తఫా, బాబా ఆమ్టే, గోనుపాడు ఖాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## దేవాలయ భూముల ఆక్రమణల నుండి కాపాడండి..

**పెబ్బేరు, మార్చి27ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని తిప్పాయిపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 322, 323 లోని 24ఎకరాల పొలాన్ని గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది ఆక్రమ ఐదారులు తమ కబ్జాలో ఉంచుకున్నారని ఈ భూమిని దేవాదయశాఖ వారు ప్రతి సంవత్సరం కైలు తిప్పయిపల్లి గ్రామ పంచాయితీ దగ్గర బహిరంగవేలం నిర్వహించుకొని కైలు రైతులకు కేటా యించాలని దీనివల్ల అత్యధిక ఆదాయం సమకూరి దేవాలయ అభివృద్ధికి పాటుపడుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యవంతుల వేదిక కోశాధికారి శ్రీనివాసు హైదరాబాద్‌లోని దేవాదయ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. వచ్చే వానాకాలం సీజన్‌లో కౌలు చేసే రైతులకు బహిరంగ వేలంలో 24 ఎకరాల సాగు చేసుకునేందుకు అవకాశం అందరికి కల్పించాలని ఆయన తెలిపారు.

## ఏఎస్పీగా సురేష్‌కుమార్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:** అడిషనల్ ఎస్పీ సురేష్‌కుమార్ మహబూబ్‌నగర్ ఏఆర్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు సోమవారం సురేష్‌కుమార్ ఎస్పీ నరసింహను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 1996 బ్యాచ్‌కు చెందిన ఇతను చిత్తూరు జిల్లాలో ఆర్ఎస్ఐగా విధుల్లో చేరారు. హైదరాబాద్, నల్లగొండలో ఆర్ఐ, డీఎస్పీగా విధులు నిర్వర్తించి ప్రమోషన్‌పై మహబూబ్‌నగర్‌కు వచ్చారు.



## డాక్టర్ డప్పు స్వామికి సన్మాన చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి..

**వనపర్తి టౌన్, మార్చి 27 ప్రభాతవార్త:** ఈనెల 25న తమిళనాడులో వసుర పట్టణంలో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారిచే డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డప్పు స్వామిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టరేట్ ఉద్యమ కళాకారులకు రావడం అది కూడా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన డప్పు స్వామికి రావడం సంతోషం అని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మెన్ శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, నందిమల్ల శ్యామ్, సురేందర్ రెడ్డి, సత్యశీల రెడ్డి, గద్వాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్చిపంట పొలాన్ని పరిశీలించిన గొంగళ్ల రంజిత్‌కుమార్

**గద్వాల ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త :** 11వ రోజు గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామ శివారులో నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా మిర్చిపంట పొలాన్ని గొంగళ్ల రంజిత్‌కుమార్ పరిశీలించి కూలీ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.



## విద్యార్థులకు పోషక విలువలపై అవగాహన..

**కొత్తకోట, మార్చి 27 ప్రభాతవార్త:** పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో చిరుధాన్యాల ప్రాధాన్యత పోషక విలువ గురించి సోమవారం అవగాహన దస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ మాలతి తెలిపారు. ఐక్యరాజ్య సమితి మార్చి 27నుండి ఏప్రిల్ 3వతేదీ వరకు చిరుధాన్యాల ప్రాధాన్యతపై పోషణ పక్వడ్ పేరిటా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంగా వివిధ రకాల చిరుధాన్యాలను సేకరించి వాటి పోషక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మన ఆహార అలవాట్లు ఆరోగ్యకరంగా మార్చుకోవాలని, చిరుధాన్యాలు, తృణధాన్యాలు చేర్చడం ద్వారా మన భోజనం మరింత పోషక విలువలు కలిగించి చక్కటి ఆరోగ్యం సొంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ..

**కొత్తకోట, మార్చి 27 ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన భవన్‌లో జెఎస్ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సోమవారం గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను ఆ సంస్థ సభ్యులు ప్రేమయ్య, జెఎంమిసేక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి మార్గంలో నడవాలని, ఉన్నత స్థానంలో ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ బోయేజ్ మాట్లాడుతూ ప్రైవేట్ కోచింగ్ తీసుకుంటే 20నుండి 30వేల వరకు ఖర్చు వస్తుందని, ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తున్నందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు సీట్లు సాధించేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.



# అన్నలా అండగా ఉంటా..

- ప్రజా సంక్షేమమే ధ్యేయం
- ఈ ప్రాంత రూపురేఖలు మార్చే అమరాన్ గిగా సెల్ పరిశ్రమ
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ప్రజలంతా తనకు అన్నతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్ల తో సమానమని వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని న్యూటౌన్‌లోని పార్టీ కార్యాలయంలో వివిధ వార్డుల పరిధిలోని ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కార్యకర్తలు, నాయకులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డులో ప్రజా సమస్యలపై నాయకులు ప్రత్యే దృష్టి సారించాలని కోరారు. కష్టపడి పని చేసే వారికి కులమతాలకతీతంగా పార్టీ తప్పని సరిగా గుర్తిస్తుందన్నారు. ఈ ప్రాంత రూపురేఖలు మార్చే అమరాన్ లిథియం గిగా సెల్ పరిశ్రమను మంత్రి కేటీఆర్ సహకారంతో తీసుకువస్తే ఓర్వలేని కొందరు దుర్మార్గులు కాలుష్యం పేరిట అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కాలుష్యం నివారించేందుకే పరిశ్రమ అత్యాధునిక టెక్నాలజీతో లిథియం సెల్ పరిశ్రమలో సెల్ తయారు చేస్తారని, అలాంటిది కనీస అవగాహన లేకుండా కాలుష్యం ఉందంటే ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.

**లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించే బాధ్యత మీదే..:** ఒకప్పటి మహబూబ్‌నగర్‌కు ఇప్పటి మహబూబ్‌నగర్‌కు అభివృద్ధిలో తేడాను గమనించి రాబోయే ఎన్నికల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ పరిశీలకుడు, ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చాలా కాలం తర్వాత మహబూబ్ నగర్‌కు వచ్చిన వారు ఇక్కడ అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోతారని పేర్కొన్నారు. గత యాభై ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం ఎనిమిదేండ్లలో చేసి చూపించారని వివరించారు. ఇక్కడికి పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తున్నాయని, అమర్ రాజా లిథియం పరిశ్రమ ఇందుకు ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు శివరాజ్, ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు రాములు, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్నెట్, బుక్ సెంటర్ ప్రారంభం



ఇంటర్నెట్, బుక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**వీపనగండ్ల, మార్చి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఇంటర్నెట్, బుక్ సెంటర్‌ను ప్రారంభించడానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగలు హాజరై ఇంటర్నెట్, బుక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కేశవులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడకలకు హాజరైన యువజన నాయకుడు

**అలంపూర్, మార్చి 27 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆర్. కిశోర్ సోమవారం గద్వాల పట్టణంలోని కెఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప సోదరుడు సవరయ్య కుమారుడు (బాసునాయుడు వెడ్స్ శాన్వికి)ల వివాహానికి హాజరైన నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కిశోర్, గట్టు జడ్పీటిసి బాసుశ్యామల, హనుమంతు నాయుడు, ఆనంద్, హుస్సేన్ నాయుడు, విజయ్, పాండు, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొత్తకోట, మార్చి 27 ప్రభాతవార్త:** పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మండలానికి సంబందించిన రూ.16లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కరోనా సమయంలో రైతులకు ఆసుపత్రిలె చికిత్స పొందిన వారికి కూడా సంక్షేమ పథకాలు ఆపలేదని, మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలుకావడం లేదని అన్నారు అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. కొత్తకోట మండలానికి 28, పట్టణానికి 13 చెక్కులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ విశేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, బీఆర్ఎస్ నేతలు భీంరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం!

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



**కొత్తకోట, మార్చి 27 ప్రభాతవార్త:** బీజేపీ ప్రభుత్వం మతోన్మాద, కార్పోరేట్ విధానాలను వ్యతిరేకిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శిఎండి జబ్బార్ అన్నా రు. సోమవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ మతసామరస్య ప్రజాస్వామ్య సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నామని, ఈనెల 28వ తేదీన సీపీఎం పార్టీ చేపట్టే జన చైతన్య యాత్ర సభను జయప్రదం చేయాలని అన్నారు. ధరలను పెంచుతూ సామాన్యులపై పెనుభారం మోపిందని అన్నారు. గ్యాస్ ధరలను పెంచుతూ కట్టెల పొయ్యి వాడే విధంగా చూస్తుందని అన్నారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను నీరు గార్చిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలుకోల్పోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్‌ను ఆహ్వానించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**వనపర్తి టౌన్, మార్చి27 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీలో జరగబోయే బడ్జెట్ సమావేశానికి 2023-24 సంవత్సరానిక రూ.23కోట్ల 85లక్షలతో ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌ను గౌరవపూర్వకంగా మున్సిపల్ సమావేశానికి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్‌లు ప్రత్యేకంగా వెళ్లి ఆహ్వానించారు. ఇందులో బాగంగా పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పిల్లలకు పంపిణీ చేయాలని వారు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్రం సింహారెడ్డి, మున్సినల్, కౌన్సిలర్లు ఆకనాటి కృష్ణ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని కెఎస్ ఈవెంట్ హాల్ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప అన్న కుమారుడు, గట్టు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు తమ్ముడు బాసునాయుడు శాన్వికల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**గండీడ్, మార్చి 27 ప్రభాతవార్త:** మండలంలోని సల్కర్‌పేట గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి విడుదలైన పది లక్షల రూపాయల సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి పాల్గొని జడ్పీటిసి ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవిరాజ్‌కుమార్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, వైస్ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, భారాస పార్టీ ప్రెసిడెంట్ పెంట్యా నాయక్, రామచంద్రారెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ వైస్ ప్రెసిడెంట్ బోడి వెంకటయ్య, రమేష్‌రెడ్డి, జోగుకృష్ణగౌడ్, సుధాకర్‌నాయక్, నంచర్ల రాజు, మన్సూర్‌పల్లి శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి




ధర్మవరం కంటి వెలుగు శిబిరంలో డాక్టర్ బృందం, సర్పంచ్ మధునాయుడు

**ఇటిక్యాల, మార్చి27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ అంధత్వం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందని కళ్లద్దాలు అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మధునాయుడు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామ పంచాయతీలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మధునాయుడు కంటివెలుగు డా. హరిశంకర్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మధునాయుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామంలో 12 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందని 18 ఏళ్లు పైబడిన వారందరు తమ ఆధార్ కార్డును వెంట తెచ్చుకుని కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని అవసరమైన వారికి కంటి పరీక్షల అనంతరం అర్హులైన వారికి కంటి పరీక్షల అనంతరం అర్హులైన వారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మధునాయుడు గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిష్‌కుమార్, ఆప్తాలమిస్ట్ రాజారావు, డాటా ఎంట్రీ ఆపరేటర్ తరుణ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, ఎఎన్ఎంలు భారతి, లక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు నిర్మల, సునంద, ధర్మవరం వల్లూరు గ్రామాల ఆశా కార్యకర్తలు, రాజశేఖర్‌రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తొక్కుడు బండ తండాలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



స్వామివారిని దర్శించుకున్న పేట టిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి

**కోయిల్‌కొండ, మార్చి 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆచార్యపూర్ గ్రామంలో గల తొక్కుడు బండ తండాలో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తండవాసులు ఘనంగా నిర్వహించారు. తండాలో గత మూడు రోజులుగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలలో తండావాసులు నిమగ్నమయ్యారు. తొక్కుడుబండ తండాలో ఆంజనేయస్వామి నూతన దేవాలయాన్ని నిర్మించి దేవాలయం ముందు ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండుగలా కొనసాగించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు తండావాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, సోదరుడు ఎస్.రవిందర్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బి.కృష్ణ, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడుశ్రీనివాస్‌రెడ్డి, గ్రామసర్పంచ్ టి.రాము, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత భీంరెడ్డి, సర్పంచ్‌లు కల్పనా బచ్చిరెడ్డి, సత్యమ్మ, నాగన్న, మోదీపూర్, రవి, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, తండాసభ్యులు లోకేష్, జయరాం, లోక్యానాయక్, శంకర్‌నాయక్, మాల్యానాయక్, నారాయణనాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్ ఘన విజయం



హరినారాయణ్ భట్టడ్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, మార్చి 27 ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో సోమవారం డిస్ట్రిక్ట్ లయన్స్ కాన్ఫరెన్స్‌లో లయన్స్ క్లబ్ గవర్నర్‌గా హరి నారాయణ్ భట్టడ్ భారీ మెజార్టీతో ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ వీరేంద్రకుమార్ మిత్ర మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలని సమాజంలో పేదలకు మరింత మెరుగైన సేవలందించాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ గవర్నర్ పిన్‌ను నూతనంగా ఎంపికైన హరి నారాయణ్ భట్టడ్‌కు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన హరినారాయణ్ బట్టడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో క్లబ్ సభ్యులందరు ఆప్యాయతతో అత్యధిక ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన శేషజీవితం లయన్స్ క్లబ్‌కు సమాజ సేవకు అంకితం అని తెలిపారు. నూతన లయన్స్ క్లబ్ గవర్నర్ సరితా హరి నారాయణ్ భట్టడ్ దంపతులను గజమాల, శాలువా, తలపాగా జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, మల్టిబుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, గ్యాట్ ఏరియా లీడర్ భీమయ్య, ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్న పాలకులు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వెల్దండ, మార్చి 27 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల పాలకులని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్‌లు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్, శేఖర్‌లు మాట్లాడుతూ అనాడు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వయం పాలన కోసం ఉద్య మించి రక్తం దారపోసి ఈ దేశాన్ని నిర్మించి అభివృద్ధి పునాదులు వేస్తే నేడు మోడీ ఆర్థిక కుబేరులతో జత కట్టి దేశ సంపదను లూటీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహస్యం చేసేలా ప్రభుత్వం వ్యవహరి స్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి, పుల్లయ్య, మధు సూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, వెంకటయ్య, అల్లాజీ, రామస్వామి, రమేష్, సురేష్, అబ్బయ్య, కృష్ణయ్య, జంగయ్య, ఈదమయ్య, భగవంతు, అంకోజీ

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తా

◆ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత, మార్చి 27 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో 2023-24 సంవత్సర బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో నూతనంగా 3మున్సిపాలిటీలు చేయడం తమ ప్రభుత్వ ఘనత అనిఆయన పేర్కొన్నారు. అమరచింత మున్సి పాలిటీ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించా లని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలతో ఇంటర్ గేడ్ మార్కెట్, వైకుంఠధామం, ఆధునిక హంగులతో మున్సిపాలిటీ పార్కులు, మున్సిపాలిటీలోని వీధుల్లో సీసీ రోడ్డు, డివైడర్ తదితర అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు, మరిన్ని కోట్ల రూపాయల నిధులతో నూతన మున్సిపాలిటీలను అనేకవిధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్దుతామని అన్నారు. పలు సమస్యలు కౌన్సిలర్లు ఆప్షన్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు, త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మెన్ జీఎస్ గోపి, కమీషనర్ మహ్మద్ ఖాజ, కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, లెనిన్, లక్ష్మి, వెంకటేష్, లావణ్య అంజి, మాధవి, సురేష్, సింధు విజయ్, ఉషారాణి సురేష్, కోఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్, షానవాజ్, షాహిన్, రఫి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు



**వెల్దండ, మార్చి 27 ప్రభాతవార్త:** విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తోంది. విద్యార్థుల చేతిల్లోనే దేశభవిష్యత్తు ఉందని తలకొండపల్లి ఎంపీపీ తిర్మణి నిర్మల శ్రీశైలంగౌడ్ అన్నారు. వెల్దండ మండలం రాచూర్, పోతేపల్లి, అజిలాపూర్ గ్రామాల్లో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని, వారిని అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చేందుకు అండగా ఉంటున్నారన్నారు. పేద విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలువాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, నాయకులు చిత్తరంజన్‌దాసు, రాఘవేందర్, కిరణ్‌యాదవ్, తానేష్ యాదవ్, వెంకటయ్య, సుధీర్, వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఆలాయాభివృద్ధి ప్రదాత ఐక్యత చైర్మన్



**వెల్దండ, మార్చి 27 ప్రభాతవార్త:** ఆలయాలాభివృద్ధి ప్రధాత ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గానుగట్టుతాండ గ్రామ పంచాయతీలోని బద్రిగానితాండలో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయ పనులకు గాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకురెండో విడతలో రూ.75వేల చెక్కును వరప్రసాద్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధితో పాటు గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఆలయాలాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తరుణ్, చందు, నర్సింహ్మా, లక్ష్య, గన్య తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేసిన యువతి



రక్తదానం చేస్తున్న శ్రావ్య

**వనపర్తి ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న మురళీ కృష్ణ కుమార్తె శ్రావ్య సోమవారం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తన తండ్రి మురళికృష్ణ రెగ్యులర్ బ్లడ్ డోనర్‌గా పేరు పొందడం, ఇప్పటికే దాదాపు 40 పర్యాయాలు రక్తదానం చేయడం స్ఫూర్తిగా తీసు కొని తాను మొదటిసారి రక్తదానం చేశానని శ్రావ్య తెలిపారు. గత సంవత్సరం క్యాన్సర్ డే సందర్భంగా తన జుట్టు ఒక మీటరు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో మొదటిసారిగా రక్తదా నం చేసి పలువురికి ఆదర్శంగా నిలి చిన శ్రావ్యను వారి కాలనీవాసులు వినోద్ కుమార్ గౌడ్, శివ కుమార్ గౌడ్, మల్లికార్జున్, లక్ష్మి ప్రసాద్, వంశీకృష్ణ, రాహుల్, రాఘవేందర్‌రెడ్డి, అరవింద్, సంతోష్ తదితరులు అభినందించారు.

## పశువుల బజారును మార్చాలి

**మక్తల్, మార్చి 27 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 7లోని సంత బజారులో సమీకృత మార్కెట్ భవనం కట్టడం వలన పశువుల సంతకు ఇబ్బందికరంగా ఉన్నదని పశువుల బజారును ఇక్కడి నుండి మార్చాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు బీఎస్పీనాయకులు వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంఛార్జి పాలెం వెంకటయ్య మాట్లాడుతూ పశువుల సంతలో పశువులకు చాలా ఇబ్బందికరంగా ఉందని పశువులు నిలిపేందుకు స్థలం లేక పశువులఅమ్మకాలు జరగడం లేదు. పశువుల సంతను ఇక్కడి నుండి వేరే స్థలానికి మార్చాలని కోరుతున్నామని సర్వే నంబర్ 191, 1988లో డంపింగ్ యార్డు నిర్వహిస్తున్నారు. అక్కడనే పశువుల సంతకు ఆ స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి అర్జున్‌రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరెందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు పరశురాం, వెంకటేష్, శేఖర్, రమేష్, నారాయణ పాల్గొన్నారు.

## సివిల్ టిఏపై అవినీతి ఆరోపణలు?

■ విచారణ చేపట్టిన విజిలెన్స్ స్క్వాడ్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయంలో గోదాముల దగ్గర విధులు నిర్వహిస్తున్న ఓ టెక్నికల్ అసిస్టెంట్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై సోమవారం విజిలెన్స్‌స్క్వాడ్ నర్సింహ విచారణ చేపట్టారు. గోదాముల దగ్గరపనిచేస్తున్న టిఏ కొంత మంది మిల్లర్లకు చెందిన సివిల్ సప్లయ్ బియ్యాన్ని నాణ్యత లేకున్నా పాస్ చేశారని ఆరోపిస్తూ కొంతమంది రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో ఆయన విధులు నిర్వహించిన గోదాములు చిట్యాల, మదనాపురం గోదాములలో ఆయన పాస్ చేసిన సిఎంఆర్ కెసికెలను పరిశీలించి శాంపిల్స్ సేకరించినట్లు తెలిసింది. విచారణకు వచ్చిన స్క్వాడ్ నర్సింహ రాష్ట్ర కార్యాలయంలో విచారణ నివేదిక అందజేస్తారని తెలిసిందే. విచారణకు సంబంధించిన పూర్తి వివరాలు పై స్థాయి అధికారుల నుండి తెలియాల్సి ఉంది.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు ధరఖాస్తు పొడగింపు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త:** డబుల్ బెడ్‌రూం ఇండ్లకు ధరఖాస్తు చేసుకోవడానికి మరో రోజు గడువు పొడగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ఇంతకు ముందు ఇచ్చిన ప్రకటన ప్రకారం కల్వకుర్తి,అచ్చంపేట, పెద్దముద్దునూర్‌లో నిర్మితమైన 420 డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై మార్చి 27న చివరి తేదీగా నిర్ధేశించడమైందని, దీనిని మరో రోజు పొడగిస్తు మార్చి 28వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల నిరుపేదలుఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైస్ మిల్లర్లకు నిర్దేశించిన గడువులోపు టార్గెట్ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** రైస్‌మిల్లర్లకు నిర్దేశించిన గడువు లోపు ఎఫ్‌సిఐకు బియ్యం అందజేసి టార్గెట్ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం సిఎంఆర్ బియ్యంపంపిణీపై రైస్ మిల్లర్లతోఐడిఓసి మీటింగ్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు సీఎంఆర్ బియ్యంలో ఎఫ్‌సిఐకు నెలాఖరు లోపు నిర్దేశించిన టార్గెట్ ప్రకారం అందజేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్‌వేణుగోపాల్,టాస్క్‌ఫోర్స్ అధికారి ద్రోణాచారి, కొండలరావు, శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.

## ఆదరించండి నా ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తా

**అమరచింత,మార్చి27 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మళ్లీ ప్రజలే ఆదరిస్తే నా ప్రాణం ఉన్నత సేవ చేస్తానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మారెడ్డి నరేష్ రెడ్డి గార్డెన లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలు గడపగడపకు ప్రచారం నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పై, మంత్రులపై ఈడీ తో దాడులు చేయిస్తున్నారని దాడులకు భయపడమని ఆయన అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పై మూడు హత్య కేసులు ఉన్నాయని అన్నారు. దేశంలో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి కూతురు కవిత పై ఈడీ అధికారులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బీజేపీ పాలనకు ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్,మార్చి 27 ప్రభాతవార్త:** గొల్లపల్లి రోడ్డులో రిటైర్డ్ టీచర్ సిద్ది లింగయ్య నిర్మించిన రైస్‌మిల్లును సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లు ప్రొప్రైటర్ సిద్దిలింగయ్య హేమలత రైస్‌మిల్లు నిర్మించి పదిమందికి ఉపాధి హామీ కల్పిస్తున్నందుకు వారిని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పెన్నదర్లు సంఘం అధ్యక్షుడు బి. గోపాలం, గౌరవాధ్యక్షుడు కె. జగదీష్ కుమార్‌గౌడ్,ఉపాధ్యక్షులు కె.కృష్ణయ్యగౌడ్,కుటుంబ సభ్యులు కవిత రాజశేఖర్,అనిత, ప్రణీత,చంద్రకళ శంకర్, జ్యోతిర్మయి, గౌతమి, 200 మంది ఆత్మీయులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు

**మరికల్,మార్చి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హనుమాన్ వాడలో సిసి రోడ్డు పనులను భూమిపూజ చేసి ప్రారంభించారు. ఉపాధిహామీ పథకం నుండి10 లక్షల రూపాయల నిదులతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

**కల్వకుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** ఆభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగాఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, తండాల్లో తమ వంతు సహాయ సహకారాలను ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం,ఉపాధి అనేనినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉత్సవాలకు విచ్చేసిన చైర్మన్ రాఘవేందర్‌రెడ్డిని గజమాలతో తండా వాసులు సన్మానించారు. కార్యక్రమంలో వంగూరు తహసీల్దార్ రాజునాయక్, ఎల్లికల్ ఎంపీటీసీ సభ్యులు నర్మద, ఎల్లికల్ మాజీ సర్పంచ్ కల్లు నరసింహ, ఉప సర్పంచ్ బిచ్యనాయక్, గోపాల్, బాలునాయక్, కిషన్, శ్రీను,గుండయ్యయాదవ్, జగన్‌గౌడ్, శివకృష్ణ, రాజునాయక్, శ్రీను, తండా వాసులు తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**కల్వకుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన క్రీడాకారులుగా రాణించగలుగుతారని జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు స్నేహబంధాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లకు జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్ ముఖ్య అతిథిగా హజరై క్రీడలను ప్రారంభిఒచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమి గెలుపుకు నాంది అని, ప్రతి క్రీడాకారుడు ఓటమి చెందితే నిరుత్సాహ పడవద్దని, భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించేందుకు అవకాశాలు కలిసి వస్తాయని భావించి క్రీడాకారులతో స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## రోడ్ సేఫ్టీ వింగ్‌పై అవగాహన

**కల్వకుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** తెలంగాణ డీజీపీ శ్రీ అంజని కుమార్, అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి ఆదేశానుసారం రోడ్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ చంద్రభాను మరియు డాక్టర్ సతీష్‌లు ఫస్ట్ రెస్పాండర్స్ శిక్షణను రోడ్ సేఫ్టీ వింగ్ ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో పరిధిలోని కల్వకుర్తి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది మరియు పెట్రోల్ బంక్‌లు,దాబాలు, రెస్టారెంట్లు, దుకాణాలు, సెక్యూరిటీ గార్డులకు చెందిన సిబ్బంది,ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. క్రియాశీలక రక్తస్రావం నియంత్రణ, సీపీఆర్ బాధితులను కాపాడటం మరియు దృశ్యరక్షణ మొదలైన ముఖ్యమైన ప్రథమ చికిత్స నైపుణ్యాలను నేర్పించారు. శిక్షణలో కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు, కల్వకుర్తి సీఐ సైదులు, కల్వకుర్తి ఎస్ఐ రమేష్, ఊర్కొండ ఎస్ఐ లక్ష్మణ్‌నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చిరుధాన్యాలతో చిన్నారులకు పోషక విలువలు

● ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ

**తెల్కపల్లి,మార్చి 27 ప్రభాతవార్త:** చిరుధాన్యాలతో చిన్నారులకు సంపూర్ణ పోషక విలువలు లభ్యమవుతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.పద్మ అన్నారు. పోషణ పక్షంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని కెకెరెడ్డి ఉన్నత పాఠశాలలో చిరుధాన్యాల ఉపయోగంపై రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఉండే ఐరన్ శాతం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాలు వాడాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమం పోషకాహార పక్షోత్సవాలు పక్షం రోజులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా చిరుధాన్యాలు ప్రతిరోజు తీసుకోవాలని అలాగే రాగిజావా కొర్రలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుందని వీటిని ప్రతిరోజు తీసుకోవాలని ఆమె పిల్లలకు వివరించారు. అనంతరం విద్యార్థులకు చిరుధాన్యాలను పరిచయం చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె. పద్మతో పాటు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఆచారి, అంగన్‌వాడి టీచర్లు చంద్రకళ ,అక్బర్, రాధా, రామచంద్రమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

◆ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ◆ దేవరకద్రలో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ ◆ సొంత ఖర్చులతో 200ల మందికి బస్సుపాసులను సమకూర్చిన మార్కెట్ చైర్మన్

**దేవరకద్ర,మార్చి 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. ఎప్పుడే గాని ఎవరైనా జీవితంలో నిరాశ నిస్పృహలకు గురి కాకూడదన్నారు.దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం మార్కెట్ చైర్మన్ ఉమ్మిగారి విజయ వెంకటేష్ ఆధ్వర్యంలో వికలాంగ, దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ కమిటి చైర్మన్ ఉమ్మిగారి విజయవెంకటేష్ దివ్యాంగులకు ఈ ఉచిత బస్సు పాసులను సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.మనిషిని చూడాలి కాని,మనిషిలోని అవిటితనాన్ని కాదన్నారు. ఆత్మస్థైర్యం ఎప్పుడూ కోల్పోరాదన్నారు. ఆత్మస్థైర్యమే అన్నింటికి మార్గమన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఏప్రభుత్వం ప్రవేశపెట్టని పథకాలను దివ్యాంగుల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలన్నారు. దివ్యాంగులను అన్ని రకాలుగా ఆదుకున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ చైర్మన్ విజయ వెంకటేష్ తన సొంత ఖర్చులతో బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయమన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దివ్యాంగులను ఆదుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా దేవరకనరద మండలంలోని దేవరకద్ర,బలుసుపల్లి,చౌదర్‌పల్లి, గద్దెగూడెం గ్రామాలకు చెందిన దాదాపు 200ల మంది వికలాంగ, దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లను ఎమ్మెల్యే ఆళ్ల చేతుల మీదుగా మార్కెట్ కమిటి చైర్మన్ విజయ వెంకటేష్ పంపిణీ చేశారు.


దేవరకద్రలో దివ్యాంగురాలికి బస్సు పాసులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

**ప్రజా సేవతోనే జన్మధన్యం: మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమ్మిగారి విజయ వెంకటేష్**

ప్రజాసేవతోనే జన్మ ధన్యమవుతుందని స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ ఉమ్మిగారి విజయ వెంకటేష్ అన్నారు. దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వికలాంగ, దివ్యాంగుల బస్సు పాస్‌ల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రసంగించారు. దివ్యాంగులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇకమీదట కూడా దివ్యాంగుల అభ్యున్నతి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మార్కెట్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రమా శ్రీకాంత్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మాజీ చైర్మన్ కురువ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు మున్నూరు బాలరాజ్, ముడా సభ్యుడు కన్నడం రాజు, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ భాస్కర్‌రెడ్డి, శివానంద్, కోట్లభాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, నరేష్‌లతోపాటు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు పార్టీనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రీ వెరిఫికేషన్ పకడ్బందీగా చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** రెండు పడకల గదుల కోసం నిర్వహించిన వార్డు సభలలో వచ్చిన అభ్యంతరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రీ వెరిఫికేషన్ పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా అధికారులు, టీం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయడానికి వార్డుల వారిగా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి రీ వెరిఫికేషన్ చేయాలని, ముందు వెరిఫికేషన్ చేసిన టీం, వార్డు అధికారి ప్రతి వార్డులో అనర్హులుగా గుర్తించిన వారి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలించాలని అద్దె ఇంట్లో ఉన్నారా, వారు నివసించే ఇళ్లు పడిపోవుటకు సిద్దంగా ఉందా వారు ఎన్ని రోజుల నుండి ఆ ఇంటిలో నివసిస్తున్నారు, ఏ రీజన్ ద్వారా అనర్హులుగా ఉన్నారు.పూర్తి వివరాలు తెలుసుకోవాలని, రెండు రోజులలో రీ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి యజమాని అంగన్‌వాడి టీచరా,వారి భర్త అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్నారా, ఉంటే వారి జీతం వివరాలు రెండులక్షలకు తక్కువ ఉంటే అర్హులుగా గుర్తించాలని,పూర్తి వివరాలతో రెండు రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయని వారుంటే సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 31 వరకు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. వికలాంగులకు సంబంధించిన వచ్చిన దరఖాస్తులను 5 శాతం రిజర్వేషన్‌తో డిప్ తీస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎల్‌బి అపూర్వ చౌహాన్, గద్వాల తహసిల్దార్‌లు వెంకటేశ్వర్లు,టీంసభ్యులు,జిల్లాఅధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# అనర్హత వేటు అప్రజాస్వామికం

**రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా సంకల్ప సత్యాగ్రహ దీక్ష**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ (టిటిడి కళ్యాణ మండపం) వద్ద ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధిపై బిజెపి కక్షసాధింపులు, అనర్హత వేటుకు నిరసనగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ (సంకల్ప్ సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. దీక్షకు సంఘీభావం తెలిపి ఏఐసిసి కార్యదర్శి ఎస్ఎ సంపత్‌కుమార్ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ నియంతృత్వంగా, నిరంకుశంగా, అప్రజాస్వామికంగా రాహుల్‌గాంధిపై అనర్హత వేటువేసిన బిజెపి తీరును హాత్ సే హాత్‌జోడోయాత్రలో గడపగడపకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జిఎంఆర్ మాట్లాడుతూ పరువు నష్టం దావా కేసులు కోర్టుల్లో ఏళ్ల తరబడి నడుసానతయని, కాని రాహుల్‌గాంధి కేసు విచారణకు వచ్చిన నెల రోజుల్లోనే ఇలా తీర్పు ఇవ్వడం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. భారత్ జోడో యాత్రకు వచ్చిన స్పందన రాహుల్‌గాంధికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బిజెపి భయపడి అప్రజాస్వామికంగా, నియంతృత్వంగా వ్యవహరిస్తుందని, జిఎంఆర్ పేర్కొన్నారు. రెండుసార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్‌గాంధి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిందని దేశాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఎర్రశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులువినోద్‌కుమార్,సంజీవ్ ముదిరాజ్, కాటం ప్రదీప్ గౌడ్, టిపిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి సాధిక్, టిపిసిసి ఉపాధ్యక్షులు టిసి శ్రీను, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత రాఘవేందర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరాజ్ ఖాద్రి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న జీఎంఆర్, సంపత్‌కుమార్, నాయకులు

# ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలి

● నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సినవసరం లేకుండా ఆన్‌లైన్ (మన ఇసుక మన వాహనం) ద్వారా ఇసుకను బుక్ చేసుకుంటే నేరుగా అదేరోజు లేదా మరుసటి రోజు తమ ఇంటికి ఇసుకను ప్రభుత్వం ద్వారానే చెల్లించడం జరుగుతుందని ప్రజావాణి సందర్బంగా ఫిర్యాదుదారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నేరుగా ఫిర్యాదుదారుల నుండి తనే స్వయంగా స్వీకరించారు. అలాగే ఇండ్ల నిర్మాణ సమయంలో అవసరమైన మొరం (బరాన్ని)కై ఉపయోగపడే ఎర్రమట్టిని ప్రభుత్వం ద్వారా అతి తక్కువ ధరకే సరఫరా చేస్తున్నట్లు, జిల్లా ప్రజలకు గృహావసరాలకు ఉపయోగపడే మట్టిని తక్కువ ధరకు పొందవచ్చన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు ఫిర్యాదు చేయాలని,ఇప్పటికే చాలా మంది సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. తన పరిధిలో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజలు మోసపోకుండా తమ సమస్యలను నేరుగా కలెక్టరేట్‌కు వచ్చి విన్నవించుకోవచ్చున్నారు. సమస్యలతో వచ్చిన ఆర్జీదారునికి సలహాలు, సూచలు అందించడంతో పాటు సమస్యలను సత్వరమే పరిష్కరించేటట్లు కృషి చేస్తామన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ నర్సింగ్‌రావు, పిఎస్ నాగేందర్ పాల్గొన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

### మోడీ నియంత పాలన నశించాలి : డిసిసి అధ్యక్షులు


మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి

**మక్తల్,మార్చి 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీఅధినేత రాహుల్ గాంధిని పార్లమెంట్‌లో అనర్హుడిగా చేస్తూ కుట్ర పూరితంగా, నియంతలా వ్యవహరిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నశించాలని నారాయణపేట డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి ధ్వజమెత్తారు. రాహుల్‌గాంధిని ఎంపిగా అనర్హులుగా ప్రకటించడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష చేపటారు. ఈ సందర్బంగా డిసిసి అధ్యక్షుడు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాహుల్ గాంధిపై అనర్హత వేటు వేయడం మోదీ నియంతృత్తి పాలనకు నిదర్శనమన్నారు. దేశప్రజల హక్కుల కోసం, రాజ్యాంగ పరిరక్షణకోసం నిజాలు మాట్లాడితే వేటు వేయడం ప్రజాస్వామ్యంలో దుర్దినమన్నారు.దేశంలోని అన్ని పార్టీలు రాహుల్‌గాంధికి మద్దతు తెలుపుతున్న బిజెపి ప్రభుత్వం మాత్రం చేసిన తప్పును సమర్థించుకోవడం సబబు కాదన్నారు. ఆదాని కంపెనీలోకి 20 వేల కోట్లు ఎలా వచ్చాయని రాహుల్‌గాంధి వివరాలు అడిగితే నిస్పక్షపాతంగా ఈవిధమైనటువంటి దుశ్చర్యకు పాల్పడ్డారని వారన్నారు. కేంద్రంలో మోది సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నారై పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, మద్దూరు జడ్పీటిసి రఘుపతిరెడ్డి, మహిళాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్నరెడ్డి, సీనియర్ నాయకులు జి.సుధాకర్, ఎండి గౌస్,సదాశివరెడ్డి, పుర కౌన్సిలర్,ఎండి. సలీం,బోయ శరణప్ప, బోయరమేష్, విఘ్నేశ్వర్‌రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలి: అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 27 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారంపై వచ్చిన 20 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో డీఆర్డీఏ పీడీ నర్సింగ్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం: జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులు వారంలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఐడిఓసి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుండి67 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలు పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోలీసుశాఖలో దరఖాస్తులు ఎక్కువ పెండింగ్‌లో ఉన్నాయని వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన వర్గాల అభివృద్ధే ధ్యేయం

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


మంత్రి నిరంజన్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న బేడబుడగ జంగాల యూత్ ఫెడరేషన్ సభ్యులు

**వనపర్తి ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వంలో వెనకబడినవర్గాల అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ తరుపున గత 70సంవత్సరాల నుండి బేడ బుడగ జంగాలకు ఏ రాజకీయ పార్టీలు కూడా న్యాయం చేయలేదు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి కుల సంఘాలకు న్యాయం చేయడం జరిగింది కాబట్టి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కమ్యూనిటీ భవన నిర్మాణం స్థలం కొరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని 8వ వార్డు కౌన్సిలర్ విభూది నారాయణ తెలిపారు. ఈ కార్యమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు కడ మంచి శేఖర్, వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు సిరివాటి కృష్ణయ్య, 8వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు విభూది చంద్రయ్య, 8వ వార్డు ఉపాధ్యక్షులు అశ్వ వెంకటేష్, సిరివాటి మురళి, కుల సంఘం పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేసే ఏ ఫిర్యాదుకూడా పెండింగ్ లేకుండా చూడాలి: గద్వాల జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి,మార్చి 27 ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదుల దినం సందర్భంగా జిల్లాలో సోమవారం వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి 7 ఫిర్యాదులు రావడం జరిగింది. ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను ఓపికతో విన్న జిల్లా ఎస్పీ సృజన వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా ఆయా సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు, ఎస్సైలను ఆదేశించారు. అలాగే సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులపై చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేకూర్చే ఫిర్యాదులను పెండింగ్ లేకుండా చూడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర సయంలో దయల్ 100కు కాల్‌చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.వచ్చిన ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి 2, గొడవకు సంబంధించి1,భర్త వేధింపులకు సంబందించి1, ఇతర అంశాలకు సంబంధించి 3 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

## ప్రజావాణి ఫిర్యాదులు త్వరతిగతిన పరిష్కరించాలి: వనపర్తి ఏఎస్పీ

**వనపర్తి క్రైమ్,మార్చి 27 ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఏఎస్పీ షాకీర్ హుస్సేన్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 12మంది ఫిర్యాదుదారులు వచ్చారు.ఫిర్యాదుదారులతో జిల్లాఅడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ స్వయంగా మాటాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబం దిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్క రించాలని ఏఎస్పీ ఆదేశించారు.10 భూములకు సంబందించిన ఫిర్యాదు లు,02 పరస్పర దాడులఫిర్యాదులు మొత్తం 12 ఫిర్యాదులు స్వీకరించినట్లుతెలిపారు.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ షాకీర్ హుస్సేన్

## లోకమాసందు బావాజీ జాతర ఏర్పాట్ల పరిశీలన

**మద్దూరు,మార్చి 27 ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీ లోకమాసందు బావాజీ జాతర ఉత్సవాలు ఏప్రిల్ 5నుండి 8 వరకు జరగనున్న ఉత్సవాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కలిసి పరిశీలించారు. ఉత్సవాలు జరిగేటప్పుడు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి. జాతరలో నీటి కొదవ లేకుండా ట్యాంక్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని త్రాగడనికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటిని అందించాలని అధికారులకు తెలిపారు. జాతరకు వచ్చి పోయే రోడ్లలో గుంతలు పూడ్చి మట్టిని వేసి రోడ్లను బాగు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రథోత్సవం జరిగే చోట రోడ్డును మరమ్మతు చేయాలని తెలిపారు.జాతరలో రాత్రివేళలో విద్యుత్ అంతరాయం కలవకుండా చూడాలని అదేవిధంగా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీసులు ఆలయానికి దూరంలోనే పార్కింగ్‌లను ఏర్పాటు చేయాలని ఉత్సవాలలోఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రథోత్సవం సమయంలోనే రోప్ పార్టీని నియమించి తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. జాతరలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకుని,తొక్కిసలాడకుండా పోలీస్ బలగాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు.వచ్చిపోయే భక్తులకు నారాయణపేట జిల్లా కేంద్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతందనిఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గోపాల్, డిఎంహెచ్ఓ డా. రామనోహర్‌రావు, ఆర్డీఓ రామచందర్, మురళి, నరేందర్, మండల అధికారులు, బాబురావు, రాములు, వెంకటయ్య,వెంకట్‌రెడ్డి, తహసిల్దార్ ఎంపిడిఓ, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, సిఐలు పాల్గొన్నారు.